శ్రీరస్తు

రాయవేలూరు [illegible]

వీరోజి ముత్యాలయాచార్యులవారి [illegible]

చెంగల్వరాయాచార్యులచే రచియింపఁబడిన

మానస శతకము

ఇది

మచిలీపట్టణస్థ నోబుల్ కళాశాలాంధ్రోపాధ్యాయులును

శ్రీ రామ్ వీరబ్రహ్మము గారిచేఁ బరిష్కరింపఁబడినది.

శ్రీమహేశాముద్రాక్షరశాల యందుముద్రితము

మచిలీపట్నం

1916. వెల 1 అణా.

శ్రీరస్తు,

రాయవేలూరు నివాసులును

వీరోజి ముత్యాలయాచార్యులవారి పుత్రుండునునగు

చెంగల్వరాయాచార్యులచే రచియింపఁబడిన

మానస శతకము.

ఇది

మచిలీపట్టణస్థ నోబుల్ కళాశాలాంధ్రోపాధ్యాయులును

శ్రీరామ్ వీరబ్రహ్మము గారిచేఁ బరిష్కరింపఁబడినది.

శ్రీమహేశాముద్రాక్షరశాల యందుముద్రితము

మచిలీపట్నం.

1916.

శ్రీరస్తు.

శ్రీవిరాడ్విశ్వబ్రహ్మణేనమః॥

మానస శతకము.

క॥ నీయాజ్ఞకులోబడి సువి
ధేయుఁడనై చెప్పుచుంటి ♦ దీనిని దయతో
నేయెడలోపములుండిన
న్యాయంబుగ దిద్దుమయ్య ♦ నరనుతనామా॥

క॥ శ్రీగణనాథునిభక్తి
శ్రీగలుగగనాత్మనిలిపి ♦ చెలువుగనిచ్చల్
రాగద్వేషములనువిడి
యోగంబుగఁబూజసేతు ♦ నోర్పునమనసా॥

క॥ నారాయణనామార్చన
పారాయణసేయుచుంటి ♦ భావములోనన్
ధారాళమైనభక్తిని
గోరితినాళావఁగఁగడవె ♦ కుదురుగమనసా॥

క॥ పరమాత్ముంబతితపావను
నిరుపమగుణగణవనాథు ♦ నిస్తులభక్తిన్
స్థిరముగభజనను జేసితిం
గరుణనుననుబ్రోవుమనమె ♦ ఘనముఁగమనసా॥

క॥ విద్యలుచదువనివారికి
హృద్యంబుగనుండదాత్మ ♦ యిలలోఁజూడన్
తథ్యంబుగబహువిద్యల
సాధ్యంబుగఁజదువఁగదవె ♦ సతతముమనసా॥

క॥ సంపదకలిగినజనులకు
నింపుగధర్మంబుసేయు ♦ నిచ్ఛయొకింతే
దెంపుగలేకయయుండును
గుంపుగఁజోరులకునిడుట ♦ కుతుకమెమనసా॥ 5

కం॥ ధర్మముసేయనివారికి
కర్మంబుగనుండుఁదనువు ♦ గణుతింపంగన్.
ధర్మముచేసినవారికి
కర్మంబులుదొలఁగిచనును ♦ గ్రక్కునమనసా॥

క॥ ధనమదిగలిగినవేళల
ఘనతరముగనుండునరుల ♦ కార్యముతోడన్
మనబంధుప్రేమజూపుచుం
దనయింపుగఁబలుకుచుండ్రు ♦ తథ్యముమనసా॥

క॥ కోపము వచ్చిన వేళలఁ
శాపంబుగనుండు తనువు ♦ పరికింపంగన్
పాపము సేయని నరులకు
కోపంబే పాపహేతువు ♦ కుతలిని మనసా॥

క॥ జీవుడు చేసిన కర్మము
భావంబున ననుభవించి ♦ భారముతోడన్
శ్రీవిగ ధ్యానము చేయుచు
దేవుని బూజింపవలయు ♦ స్థిరముగ మనసా॥

క॥ భక్తిరసంబులఁ రగ నా
సక్తిగ డెందమున నిల్పి ♦ సద్గురుసేవన్
రక్తిగఁ జేసెడివారికి
ముక్తికి మూలంబు జూపు ♦ ముందుగ మనసా॥ 10

క॥ కీర్తికి మూలము విద్యయ
కీర్తికి మూలంబు ఋతము ♦ కీర్తికి ధనమున్
కీర్తికి సజ్జన సేవయు
కీర్తికి ధర్మంబు నగును ♦ క్షితిలో మనసా॥

క॥ నీమము వేదార్థంబగు
నీమము జ్యోతిషము శిల్ప ♦ నియమము మతియున్
నీమము సంగీతంబును
నీమము వైద్యంబు జగతి ♦ నిజముగ మనసా॥

క॥ అతివలమాటలవినియును
మతిశాంతగుణంబువీడి ♦ మాతృలపైఁ దా
నతికోపముబడువాఁడిల
సతతమునరకమునగ్రుంగు ♦ జడుఁడై మనసా॥

క॥ ధర్మమునాచరించెదమని
మర్మంబుగధనములాగి ♦ మనుజులకెలన్
ధర్మముతనసొమ్మనియును
గర్మంబుగఁజెప్పఁబోకు ♦ కష్టముమనసా॥

క॥ నీచగ్రహములుఁగన్నము
జూచుచునుండంగఁబుట్టు ♦ చుఁ గమనెడినరుల్
నీచప్రవృత్తులజేయుచు
నీచంబుగనుండుమతియు ♦ నిజముగమనసా॥

క॥ అపకారమునొనరించిన
నుపకారముసేయునాతఁ ♦ డుత్తమనరుఁడై
యపవర్గమునకుజని యిల
విపులంబగుకీర్తిచేత ♦ వెలుగునుమనసా॥

క॥ గ్రహములుచాలసదినముల
సహజాత్ములబంధుజనుల ♦ సఖులనుమఱియున్
మహిలోనుండెడివారికి
బహుబాధలుపెట్టుచుండ్రు ♦ పగగానిమనసా।

క॥ బంగారువంటిలోహము
సంగీతమువంటివిద్య ♦ సరసునిదయయుఁ
సింగంబువంటిమృగమును
గంగాధరువంటివేల్పు ♦ గానముమనసా॥

క॥ ఆఁకలిగలిగినవేళలఁ
బాకములేనట్టికూర ♦ భక్షణసేయుఁ
ఆఁకలిగలుగనివేళలఁ
బాకంబుగనుంచుకూర ♦ పట్టనుమనసా॥

క॥ ప్రాణములుండినయప్పుడె
దానములొనరించునట్టి ♦ ధర్మఫలంబుఁ
ప్రాణముతోడైయుచ్చ
స్థానము మోక్షమునరిచ్చు ♦ సత్యముమనసా॥

క॥ ప్రాణముఃక్షణభంగురమగు
మానము శాశ్వతమునుండు ♦ మార్తాండుగతిఁ
ప్రాణముకంటెనుమనుజుఁడు
మానముగాపాడుకొనుట ♦ మాన్యముమనసా॥

క॥ పరలధనంబునుగనుగొని
ధరదుర్జనుఁడోర్వలేక ♦ తనమదిలోనఁ
జెరుపఁదలఁచినయాతఁడు
దురితుండై పొందుచుండు ♦ దుఃఖముమనసా॥

క॥ తప్పుల నెంచని వారిని
మెప్పుగఁ బ్రేమంబుగనుచు ♦ మెలఁగుచునుందుర్
తప్పుల నెంచుచునుండిన
యప్పుడె ప్రేమంబుబోవు ♦ నవనిని మనసా॥

క॥ తన భార్యయుంటనుండగ
జనులితర స్త్రీలతోడ ♦ సరసంబులతోఁ
దనియుచునుండిన నాఖలుఁ
గనినవ్వకయుండునే జ ♦ గంబో మనసా॥

క॥ సత్యముతప్పనివారికి
భత్యము మోక్షమువనుఁడుఁ ♦ బక్వముతోడన్
సత్యమునహరిశ్చంద్రుఁడు
నిత్యంబుగ మోక్షమందె ♦ నిజముగ మనసా॥ 25

క॥ శివపూజలనాచరించినఁ
బ్రవిమలతరలక్ష్మిలెల్ల ♦ భాసిలుచుందుర్॥
శివభక్తిని మార్కండుఁడు
భువినందఁగరాని మోక్ష ♦ ముఁగనె మనసా॥

క॥ పరవనితలదరిఁ జేరిన
స్థిరతరముగనుండుమనసు ♦ చిక్కనుమాయన్
వరమునివిశ్వామిత్రుఁడు
నిరతంబుగఁ జేయుతపము ♦ నిల్పెను మనసా॥

క॥ దేవుఁడు దేహములో నం
భావితముగనుండునపుడు ♦ భయమది యేలా
కావరమున మోహంబును
జీవంబుగఁ జేయునపుడె ♦ చింతలు మనసా॥

క॥ ధన దేహంబులు స్థిరమని
మనమునఁ దలపోసియుండ ♦ మానితమగు నే
చని పోయిన యసువులతోఁ
దన దేహము వచ్చునేమొ ♦ తలఁపరు మనసా॥

క॥ వేదంబులు మర్త్యకృతుఁడై
కాదనుచును గల్పితంపు ♦ గథలనుఁగొని దు
ర్వాదములాడెడిజనులను
వేదనలొందించు జముఁడు ♦ విడువక మనసా॥ 30

క॥ క్రోధంబు లేక యుండిన
సాధించెడి సకల పనులు ♦ సాధ్యంబులగున్
క్రోధము గలిగిన వేళను
సాధనభంగంబుగలుగు ♦ సత్యము మనసా॥

క॥ కోరికలను సుడిగాలిని
ధీరుండగువానిమతియుఁ ♦ దిరుగుచునుండున్
కోరికలు లేక యుండినఁ
జేరదు చంచలగుణంబు ♦ చెలువుగ మనసా॥

క॥ తనయగ్రజన్మలందున
వినయమొకింతయును లేక ♦ విచ్చలవిడిగా
ననిశము వదరెడిజనులకు
తనుబాధలుమెండుగాఁగలుగుఁ ♦ దప్పకమనసా॥

క॥ హెచ్చగుచదువులుచదివియు
నిచ్చలుదుర్మార్గవృత్తి ♦ నీచుండైనన్
మెచ్చదులోకం బాతఁడు
చచ్చిననామంబుపోదు ♦ జగతినిమనసా॥

క॥ కాముఁడువచ్చినవేళను
నీమంబుగనుండుమతియు ♦ నిష్ఠలుడుగుచున్
భామలచెంతకుఁబాఱును
లేమిడియుఁగుఁబూర్వసుగుణ ♦ లేశముమనసా॥

క॥ సతులకుజ్ఞానమునేర్పినఁ
బతులకుకష్టంబులెల్లఁ ♦ బాయునుమఱియున్
పతిభక్తిమెండుకలిగిన
నతివలుస్వర్లోకసుఖము ♦ నందరెమనసా॥

క॥ పెద్దలముందఱసతులను
హద్దెఱుఁగకహింససేయు ♦ సల్పపుజనులన్
నుద్దెఱుఁగనిపశువందురు
తద్దయుహాసంబుజెడును ♦ ధరపైమనసా॥

క॥ పరకాంతలతో సరసము
దురితమతిఁ సలుపునట్టి ♦ తులువకునిచ్చల్
పరలోకము దూరంబగు
స్థిరతర దుఃఖంబుఁగలుగు ♦ క్షితిలో మనసా॥

క॥ మాయకు జీవుఁడు చిక్కిన
న్యాయము లేకుండ సకల ♦ మగుకృత్యములన్
జేయుచు గష్టసుఖంబుల
నాయువుగలయంతవఱకు ♦ నందును మనసా॥

క॥ కులమును విడిచిన జనముల
నెలవును గనన్నై నరారు ♦ నిజబంధువులున్
జలమును విడిచిన చేపల
వలెనీల్గుదురంతమందు ♦ వారలు మనసా॥ 40.

క॥ జీవంబుల నమరసమును
భావంబునఁ జూచువాఁడు ♦ పరమసుఖంబుల్
ధీవరులు మెచ్చ బొందుచు
దైవజ్ఞునియట్లుపోలె ♦ దనరును మనసా॥

క॥ కలిమెంత కలిగియుండినఁ
గులమెంతయు హెచ్చునైనఁ ♦ గోవిదుఁడైనన్
గులవర్ధనుఁడగు తనయుఁడు
గలుగక యుండిన ఫలంబు ♦ గలదే మనసా॥

క॥ గ్రహతతు లుచ్చస్థలముల
సహితంబుగనుండునపుడు ♦ సత్పురుషుండై
మహిలోఁగీర్తి వహించియు
బహుళంబగుకలిమిగలిగి ♦ భాసిలుమనసా॥

క॥ ఆయాభావంబులలో
హేయంబుగనుండుగ్రహము ♦ లెక్కువశక్తిన్
మాయలు లేక ఫలముల న
మేయంబుగనిచ్చుచుండు ♦ మేదినిమనసా॥

క॥ తనునాథుఁడు కేంద్రంబునఁ
దనహితకోణంబు లుచ్చ ♦ తరగతినున్నన్
ధనమునుగీర్తియుసౌఖ్యం
బునుజక్కగననుభవించు ♦ భువిలోమనసా॥

క॥ ఋతుమతియై సతియుండఁగ
నతిమోహము గనులదట్టి ♦ నన్యస్త్రీలన్
మతిలేకసరసమాడెడి
పతితుఁడునరకాగ్నియందుఁ ♦ బడుఁగదమనసా॥

క॥ సాధులధూషించినచో
బాధలగడుఁబొందుచుండు ♦ భారముతోడన్
సాధులకష్టముబెట్టిన
వేదనబాల్పడునుగాదె ♦ విడువకమనసా॥

క॥ సాధులతోఁ బరిహాసము
వాదముగానాడువారు ♦ వసుధనుజూడన్
వేదనలొందుచు నిహపర
మోదములకుదూరులగుచుఁ ♦ బోదురుమనసా॥

క॥ కూరిమిగలిగినతఱినే
నేరములేకుండనుండు ♦ నిశ్చయముగ నా
కూరిమివిరసముగలిగిన
నేరముగాఁదోఁచుచుండు ♦ నిఖిలముమనసా॥

క॥ అప్పుగొనిపొందుసుఖమది
తప్పకకష్టంబుదెచ్చు ♦ ధాత్రీస్థలిలో
అప్పులఁబడియుంటయుమఱి
మెప్పులతో మైత్రిగొనుట ♦ ముప్పగుమనసా॥50

క॥ పరవనితాసంగమమును
బరధనహరణంబు నన్నృత ♦ భాషారతియున్
దురితమునకుమూలంబని
యెరయుచుసన్మార్గవృత్తి ♦ నలరుము మనసా॥

క॥ సాధులసేవయొనర్చిన
బాధలుమఱికలుగఁబోవు ♦ వసుధాస్థలి దు
ర్వ్యాధులుజేరవుఁమోక్షపు
సాధనయునులభ్యమగును ♦ సదమలమనసా॥

క॥ కలిమియుస్థిరమనితలఁచుచు
సలలితముగభక్తిపరుల ♦ సతతముమదిలో
పలువిధములనిందించుచుఁ
జులకనగాఁగనువివేక ♦ శూన్యుఁడుమనసా॥

క॥ తక్కువబుద్ధిగలనరున
కెక్కువధనమున్నఫలమ ♦ హీనంబెయగుఁ
చక్కగబుద్ధియుధనమును
నెక్కుడుమర్యాదలిచ్చు ♦ నెప్పుడుమనసా॥

క॥ చెలులకుఁజెప్పరహాస్యము
నిలువదుక్షణకాలమైన ♦ నిశ్చయముగ, వా
రలకతమునఁగలహంబులు
గలిగినగలుగంగవచ్చుఁ ♦ గాదేమనసా॥

క॥ జననినిదిట్టినయం సపు.
డనయముగడుఁగష్టదశల ♦ నందుదురరయఁ
ఘనముగఁబూజలుజేసెడి
మనుజులకేయశముగలదు ♦ మహిలోమనసా॥

క॥ ఋతువులవసంతఋతువును
గృతులను శ్రీత్యాగరాజ ♦ కృతి స్త్రీలనుబా
ర్యాతియునుత్తములందురు
శ్రుతిహితవాక్యంబుబుద్ధి ♦ జూడఁగమనసా॥

క॥ నిలువవు కాయము లెప్పుడని
తలపరుద మహాహృదయములను ♦ ధరపై నజ్ఞుల్
చెలువుగ మోహములోఁబడి
మెలఁగుచు నటియింతు రెప్పుడు ♦ మిక్కిలి మనసా॥

క॥ జ్ఞానమె నరులకు సౌఖ్యము
జ్ఞానంబె యశస్కరంబు ♦ సంతతముర్విన్
జ్ఞానముచే ధ్రువుఁడెంతయు
నానందంబైన మోక్ష ♦ మందెను మనసా॥

క॥ తల్లిని దండ్రిని మదిలో
జల్లఁగ సంతోషపెట్టి ♦ సద్గురులనుచున్
గొల్లలుగాఁ బూజించిన
నల్లదె మోక్షంపుబాట ♦ యగుఁగద మనసా॥80

క॥ దారిద్ర్యమె మతిఁజెఱుపును
దారిద్ర్యమె నింద్యమైన ♦ దారిని నడుపున్
దారిద్ర్యమె రోగంబగు
దారిద్ర్యమె దుఃఖమిచ్చు ♦ ధరపై మనసా॥

క॥ మ్రొక్కులు నిజమైయుండిన
జక్కఁగ నాపదలు దీర్చు ♦ సదయుఁడు గలఁడా
మ్రొక్కులు జనముల మెప్పుల
కొక్కిమ్మిడిఁ జేయ శుభము ♦ లొందునె మనసా॥

క॥ సమరసభావము లెంచక
తమరేఘనముఖులటంచుఁ ♦ దలఁచుచునిచ్చల్
మమతలఁబొందెడినరులకు
యమబాధలుదప్పవనుచు ♦ నరయుముమనసా॥

క॥ గుణమేనరులకురత్నము
ధనమునకగురత్నమరయ ♦ ధర్మముమఱియున్
మనసునకుశాంతిరత్నము
వనితకురత్నంబునాథు ♦ భక్తియ మనసా॥

క॥ భేదాభేదములాత్మకు
మేదినిగలిగించియీర్ష్య ♦ మెలఁగుచుఁగడుదు
ర్వాదములాడెడినరులకు
వేదనలొందించు వేద ♦ వేద్యుఁడుమనసా॥

క॥ తననిజముతా నెఱుంగక
తనకఖిలముదెలిసినటులఁ ♦ దలఁచుజడుఁడిలన్
తననిజముతనకుఁదెలిసిన
మనుజుఁడువహియించు శుద్ధ ♦ మానముమనసా॥

క॥ చీమలుగుంపులుజేరిన
పామైననుభంగపడును ♦ బలుమరు బంధు
స్తోమముగలనరులరివరుఁ
దామేనిర్జింపఁగలరు ♦ తప్పకమనసా॥

క॥ ఎక్కుడుబలవంతునితోఁ
దక్కువబలవంతుఁడధిక ♦ తముఁడనఁదగునే
కుక్కలమూకల కెద్దులు
తక్కువయెట్లగునుజూడ ♦ ధరలోమనసా॥

క॥ జ్ఞానములేకయుమదిలో
మానవుఁడతిడాంబికముగ ♦ మమతలచేతన్
నానావిధములఁబలుకును
కానరుపరమాత్మునెపుడు ♦ కష్టముమనసా॥

క॥ రామా రామా యనుచును
దాముగఁబ్రతిమలనువ్రాసి ♦ తమమదిలోనన్
బ్రేమను మ్రొక్కినవారికి
రాముఁడొసఁగలంబునిచ్చు ♦ రక్తిగమనసా॥ 70.

క॥ తనలోనుండెడిదైవముఁ
గనమాయనునడఁగి కొంత ♦ కాలంబుండున్
తనరఁగమాయనువిడిచిన
మనుజుఁడెదైవజ్ఞుఁడగును ♦ మహిలోమనసా॥

క॥ తనబుద్ధియెసుఖమిచ్చును
వినఁదగుగురుబుద్ధియదియు ♦ వినయమునిచ్చున్
వినఁగూడదుపరబుద్ధిని
వనితలబుద్ధియును దెచ్చుఁ ♦ బ్రళయముమనసా॥

క॥ జ్ఞానానందము నెఱిఁగిన
మానవుఁడే ముక్తి యందు • మానసముతోడన్
దానుగ వెదకుచునుండును
మానుగ లోఁబడక యుండు • మాయకు మనసా॥

క॥ తనువును బడసిన దైవము
తనలోనే నిండియుండుఁ • దప్పక చూడన్
దనువున లేకుండిన చోఁ
జనుఁడితరుల మ్రొక్కుటేల • జగతిని మనసా॥

క॥ కాలగతి నెట్టివారికి
వాలాయముగ గష్టదశలు • వచ్చుచునుండున్
బాలకుఁడగుఁ బ్రహ్లాదుఁడు
వేలుగఁ గష్టంబులొంది • వెలయఁడె మనసా॥ 75

క॥ అతివల ప్రసవసమయమున
మితిలేక విశేషబాధ • మీరును వెతలన్
సుతులను గాంచినతోడనె
యతులితసంతోషవార్ధి • నలరును మనసా॥

క॥ ధనలక్ష్మి లేని వేళల
ఘనవైభవ మెల్లఁ జెదరు • క్షణకాలములోఁ
ధనమే నరులకుఁ గౌతుక
మను ధైర్యము యశము నిచ్చు • బుడమిని మనసా॥

క॥ ఋణమేకీర్తికిశత్రువు
తనువునకున్ రుజులెశత్రు ♦ తతియగుధరణిన్
మననునకువెతలెశత్రులు
వినునైచ్యమె శత్రువగును ♦ విద్యకుమనసా॥

క॥ ధర్మములొనరించుటకై
నిర్మలమగుమనసులేక ♦ నిఖిలధనాదుల్
మర్మముగదాఁచి కడు దు
ష్కర్మలఁగలుపాఁత్ముడవని ♦ సలుపునుమనసా॥

క॥ కల్లునకువ్యయముసేతురు
చల్లకుఁజేయరువ్యయంబు ♦ సాత్త్వికముతో
నల్లరిచే ధన మిత్తురు
తల్లికి ధనమివ్వరెట్టి ♦ ధర్మమొమనసా॥ 80

క॥ అతికోపమెమతిఁజెరుపును
మతిశాంతమె తనకుదివ్య ♦ మార్గముజూపున్
మతిగలసౌఖ్యమెస్వర్గము
మతిగలదుఃఖంబె నరక ♦ మార్గముమనసా॥

క॥ చదువేవినయముదెచ్చును
చదువేమర్యాదఁదెచ్చుఁ ♦ జదువేశుభమౌ
చదువేధనమునొసంగును
చదువేబుధసంగతంబు ♦ సలుపునుమనసా॥

క॥ నరులకుగర్వవశంబున
సురుచిరమగుసుగుణవితతి ♦ యెల్లను జెడెడిన్
చెఱుకునకు వెన్నుబుట్టినఁ
దరచుగఁదీపెల్లఁజెడును ♦ త్వరలో మనసా॥

క॥ ఎక్కువ ఋణములుగలిగిన
దక్కవు మర్యాదలెట్టి ♦ ధర్మాత్ములకున్
నిక్కపుగులశీలంబులు
నిక్కతలి ఋణప్రదాత ♦ లెంతురె మనసా॥

క॥ ధైర్యమె జయమునొసంగును
ధైర్యమె కష్టములదీర్చుఁ ♦ దగుమిత్రుగతిన్
ధైర్యమె సంపగఁదెచ్చును ♦
ధైర్యమునకుసాటిలేదు ♦ ధరణిని మనసా॥ 85

క॥ సరసవిహీనులతోడన్
బరిహాసములాడరాదు ♦ బంధువులైనన్
సరసములచే నొకప్పుడు
విరసంబులుగలుగుచుండు ♦ విడువక మనసా॥

క॥ ధనమింతగూర్పవలెనన
జనులకుఁగష్టంబు పూర్వ ♦ జన్మములోఁ దా
నొనరించిన సుకృతంబులఁ
గనిదైవమొ ధనమునొసఁగు ♦ ఘనముగ మనసా॥

క॥ శ్రీరంజిలఁబరమాత్ముని
గోరి గురూత్తమునిసేవ ♦ గురుతరభక్తిన్
సారెకుసలుపుచునుండిన
నారూఢిగమోక్షపదవి ♦ యబ్బునుమనసా॥

క॥ ఉరుభక్తి నీశుఁదలఁచిన
దురితంబులుదొలఁగిచనును ♦ దుష్టుండైనన్
స్థిరమగుకలిమియుఁగలుగును
నిరుపమమోక్షంబుగలుగు ♦ నిజముగమనసా॥

క॥ ముక్తికిమూలాధారము
భక్తియె మదినిలుపవలయు ♦ బాగుగదానిన్
భక్తినినిలుపకయుండిన
ముక్తికి దా నర్హుఁడగునె ♦ పొలుపుగమనసా॥౮౦

క॥ దుష్టులసహవాసంబున
నష్టంబులుగలుగుచుండు ♦ నానాగతులన్
శిష్టులునిందయొనర్తురు
స్పష్టంబుగసుజనసేవ ♦ సలుపుముమనసా॥

క॥ ధనమధికంబుగఁగలతఱి
ఘనముగధర్మంబుసేయ ♦ గలఁగదుమదిలో
ధనశూన్యముగలిగినతఱి
ననయముధర్మంబుసేయు ♦ నరయునుమనసా॥

క॥ తనుసంరక్షణకొఱకై
ధనసంపాద్యంబు సేయఁ ♦ దలఁచుచు శ్రమలన్
మునుఁగుచునుండఁగ నేటికి
యనయము శంకరుని కరుణఁ ♦ నరయుము మనసా॥

క॥ తనలోపలఁగల జీవా
త్మను దలఁచుచు భక్తితోడఁ ♦ దారకమంత్రం
బును దనలో జపియించిన
మనజునకగు మోక్షపదవి ♦ మానుగ మనసా॥

క॥ సుజనులంగోష్ఠియు భగవ
ద్భజనము గావింపుచుండు ♦ భాగవతులకున్
నిజమగు సేవలొనర్చిన
సుజనులకవె మోక్షపథము ♦ జూపును మనసా॥ 95

క॥ గంగాస్నానంబొనరిచి
గంగాధరుఁ బూజ జేసి ♦ ఘనభక్తిని ని
స్సంగత గంగా యమునల
సంగంబులఁ గ్రుంక నఘము ♦ సమయును మనసా॥

క॥ గురుసేవ సేయుచుండిన
స్థిరతత్త్వము మదిని నిల్పుఁ ♦ జేకుఱు ధైర్యం
బరయఁగ శీలం బబ్బును
బరలోకానందమమరు ♦ బాగుగ మనసా॥

క॥ కులకాంతాసంగమమును
విలసితశంకరునిభక్తి ♦ వినయశ్రీలన్
జెలగినవిద్యయసౌఖ్యం
బలవడఁగాఁ జేయుచుండు ♦ ననిరెముమనసా॥

క॥ గణములలో దేవగణము
ధనమునఁగష్టార్జితంబు ♦ ధర్మంబులలో
వినఁగ నహింసయు నుత్తమ
మనునదిబుధసూక్తిదీని ♦ నరయుము మనసా॥

క॥ కరుణాకరులగుస్నేహిత
వరులుండిన, బంధులున్న ♦ వైభవమున్నన్
బరగనపుత్రుఁడగు నే
నరయఁగశశిలేనిరాత్రి ♦ యగుఁగదమనసా।

క॥ యతిరాగును బ్రాసము సంఖ్యా
వితమౌగఁగనియుండ లేదు ♦ విద్యయు నత్యా
యతముగఁజదువమి నేనీ
గతిశతకముగూర్చినాఁడఁ ♦ గాంచుముమనసా॥10.

సీ॥ అతులయశస్కరుం ♦ డగునయ్యలాచార్యుఁ
డాగిమదీయపితామ ♦ హుండుగాఁగ
సదమలాచార్యుండు ♦ సద్గుణాఢ్యుండు ము
త్యాలయాచార్యుండు ♦ తండ్రిగాఁగ
సూరిసన్నుతమయి ♦ శుభకరుంబగు సుప
ర్ణసగోత్రమమలగో ♦ త్రంబుగాఁగ
విశ్వకర్త్రాభిఖ్య ♦ విమలాన్వయమునందు
చారువీరోజివం ♦ శజుఁడఁగాఁగ

తే॥గీ॥ నలరువాఁడఁజెంగల్వరా ♦ యాహ్వయుండ
బుధవిధేయుండ నీచిన్ని ♦ పుస్తకంబు
గూర్చినాఁడసద్భక్తితోఁ ♦ గోవిదులను
నిచ్చవేఁడెదఁదప్పు మ ♦ న్నింపుఁడనుచు॥

సంపూర్ణము.